## నిర్మాతలు:

| | |
|---|---|
| డైరక్టరు: | జి. బలరామయ్య. |
| కవి: | బలిజేపల్లి లక్ష్మీకాంతం. |
| పొటోగ్రఫీ: | పి. శ్రీధర్. |
| సౌండు: | వి. మీనాక్షిసుందరం. |
| మ్యూజిక్: | ఓ.. రామచంద్రరావు. |
| ఆర్కెస్ట్రా: | హెచ్. ఎం. వి. కంపెని. |
| ఆర్టు డైరక్టరు: | యస్. వి. యస్. రామారావు. |
| ఎడిటర్: | జి. డి. జోషి. |
| మేకప్: | కే. గోపాలరావు. |
| ప్రొడక్షను చీఫ్: | వి. కోటీశ్వరరావు. |
| స్టూడియో: | న్యూటోన్, మద్రాసు. |

PRATIBHA PICTURES Ltd.



ప్రతిభా వారి

# ముగ్గురు మరాటీలు

ప్రొడ్యూసర్, డైరెక్టర్..... జి. బలరామయ్య

◆ ◆ ◆ తారాగణం ◆ ◆ ◆

| | |
|---|---|
| సిద్ధోజిరావు : | డాక్టరు. జి. వి. సుబ్బారావు. |
| సోమోజిరావు : | సి. హెచ్. నారాయణరావు. |
| సుబంధిరావు : | జి. నారాయణరావు. |
| ఫిరోజిరావు : | ఏ. నాగేశ్వరరావు. |
| తులేరావు : | బి. పద్మనాభం. |
| తిమ్మోజిరావు : | కే. శివరావు. |
| దివాంజి : | గాడేపల్లి రామయ్య. |
| ధర్మోజి : | డి. సదాశివరావు. |
| గిర్మోజి : | యస్. నాగేశ్వరరావు. |
| మంత్రాల మారిగాడు : | లింగం సుబ్బారావు. |
| గొల్ల వెంకన్న : | కె. వి. సుబ్బారావు. |
| భట్రాజులు : | కుంపట్ల సుబ్బారావు. |
| | అప్పళాచార్యులు. |

బి. శీతారామయ్య, వి. కృష్ణప్ప, యమ్. క్రిష్ణయ్య, జింటాన్, కె. టి. వి. నాయుడు, టి. రామరావు, ఇ. సి. హెచ్. సూర్యనారాయణ, కే. వి. రత్నం, అక్కాజిరావు, వేదాంతం లక్ష్మీకాంతం.

| | |
|---|---|
| రుక్మీభాయి : | శ్రీమతి. పి. కన్నాంబ. |
| అంతుంభాయి : | యం. రాజకుమారి. |
| రఘుభాయి : | టి. జి. కమలాదేవి. |
| గొల్లపిల్ల : | బెజవాడ రాజరత్నం. |
| మోతి : | యం. సీతాభాయమ్మ. |

....సౌదామిని.

ప్రతిభా వారి

# ముగ్గురు మరాటీలు

## కథా సంగ్రహం

బడేగాం రాజ్యాన్ని మరాఠీ వీరుడు సిద్ధోజీ పాలిస్తున్నాడు. తన అన్నకొడుకులైన సోమోజీ, సుబంధీ, ఫిరోజీలను కన్న కొడుకులవలెనే అతడు ప్రేమించి పెంచుతున్నాడు-సోమోజీ, అంతుంభాయిల కొడుకు తులేరావంటే, సంతానహీనుడైన సిద్ధోజీకి పంచప్రాణాలున్నూ-కానీ-ఆ అనురాగం సిద్ధోజీ భార్య రుక్మాభాయికి గిట్టలేదు. ప్రతి గౌరవంలోనూ వారు ముందూ, తాను తర్వాత. పాలించే రాజుభార్య తనకంతటి నిరాదరమా ! ఒకనాడు ఆమె కడుపులో అసూయాతరంగం పొంగులెత్తింది. మంచి తరుణంచూచి మగణ్ణి న్యాయనిష్ఠురాలతో మనసు విరిచింది. ఆమె కొడుకులకు వత్తాసిచ్చినట్లే మాట్లాడుతూ వారిపై సిద్ధోజీ మనస్సులో అసూయాద్వేషాలు రగిలించింది! ఆడది తలుచుకుంటే మగవాడు ఎంత? సిద్ధోజీ రుక్మాభాయి చేతులో కీలుబొమ్మగా మారిపోయాడు. బడేగాం పాలకురాలామే. ఆమె పరిపాలన ప్రజలకు నచ్చలేదు. రైతులలో విప్లవం బయలుదేరింది.

అంతటితో ఆమె దుర్మార్గం ఆగిందా? ఫిరోజీ ప్రేమిస్తున్న తన ఆడపడుచు కూతురు, రఘూను, తన తమ్ముడు తిమ్మోజీ కిచ్చి పెళ్ళి చేయించి ఆమె తల్లి ఆస్తిని తమ్ముడికి కట్టిపెట్టవలెనని యోచించింది. రఘూ ఫిరూల మధ్య రాతిగోడలు కట్టి, రఘూను దండించింది. ఆ తంత్రం అంతుంబాయి గ్రహించి సోమోజీకి చెప్పింది. సోమోజీకి సమిష్టి కుటుంబంలో కోరి కలహాలు పెట్టుకోడం యిష్టంలేదు. కానీ

పరిస్థితులు త్రోసికొనివచ్చినై. రైతుల విప్లవానికి సోమోజీ కారకుడని మగణ్ణి నమ్మించి-రుక్కా-కుటుంబం చీలదీసింది. సోమోజీకి తమ్ములకు పత్తికొండ పరగణా యిప్పించి బడేగాం వెడలగొట్టించింది. రఘూ వారివెంట పోతానన్నా, పెళ్ళిచేసిన తర్వాత పంపుతామని ఆపి వేసింది.

పత్తికొండలో పాత కాపులైన సోమోజీ, రఘూ ఫిరూల వివాహానికి రాయబారం పంపించాడు. ముహూర్త నిర్ణయానికి రమ్మని పిలిపించి అన్నదమ్ముల ముగ్గురినీ రుక్కా చెరలో పెట్టించింది. ప్రత్తికొండపైకి దండయాత్ర చేయించింది. పట్నం తగులపెట్టించాడు సిద్ధోజీ. అంతుంబాయి గూఢమార్గాన తులేతో కోటదాటి-దారిలో సిద్ధోజీ ప్రాణం తీయకుండా విడిచిపెట్టి, కొడుకుతో గొల్లపల్లెకు చేరుకుంది. బడేగాంలో చెరలో ఉన్న బావలనురఘూ రహస్యంగా తప్పించింది.

సోమోజీ సోదరులు పత్తికొండకు వచ్చి, జరిగిన మోసం తెలుసుకొని అంతుంబాయిని కలుసుకోడానికి గొల్లపల్లె చేరుకొన్నారు. పల్లెలో గొల్ల వెంకన్న గౌరవించి ఆశ్రయం యిచ్చాడు. పౌరుషంకల రాచబిడ్డలు-ఆ పల్లెలో ఎంతకాలం ఉంటారు!-ఆలోచన చేశారు వెంకన్నతో. ఎల్లమ్మదేవత స్వాధీనంలో ధనం బిందెలున్నవనీ, అదిమీ పెద్దలదేననీ వెంకన్న చెప్పాడు. పెద్దవాళ్లు వద్దంటున్నా లెక్కించకుండా ఫిరోజీ ఎల్లమ్మ గుడికి వెళ్ళి తన సాహస విక్రమాలతో ఆమెను మెప్పించి ఆ ధనం తీసుకువచ్చాడు-దాంతో ఎల్లమ్మకు పెద్ద గుడి కట్టించి కొలుపులుచేయించి, మిగతా సొమ్ముతో కరిణకల్లులో కోట కట్టించుకొని, ముగ్గురు మరాఠీలు సుఖంగా కాపురం చేస్తున్నారు. మందీ మార్బలం కూర్చుకొన్నారు. ఈ వివరాలు, వేగులవల్ల సిద్ధోజీ రుక్కాభాయీ తెలుసుకొన్నారు. రుక్కా కడుపు భగ్గుమన్నది. రాజ్యభ్రష్టులై ముష్టెత్తుకుంటా రనుకున్న వాళ్లకు రాజ్యాలూ రత్నాల



నగలూనా? ఆరితేరిన హంతకుడు-మారిగాడిని పిలిపించి వారిని వధ పట్టమని శాసించింది. బహుమానాలు ఆశపెట్టింది. ఒకనాటి రాత్రి ఒంటరిపాటున వుండగా, మారిగాడి ముఠా కరిణకల్లుకోటలో సోమోజీ తలనరికివేశారు. అంతలో కుక్కలు పసిపట్టి తెంచుకు వెంటపడ్డవి. ప్రాణాల కాసించి తల పారేసి పరుగుతీశారు. కుక్కలు తల వెదకి తెచ్చి తమ్ముల కిచ్చినయ్. ఆదృశ్యం చూడగానే అంతుంబాయి ఆత్మ దహించుకుపోయింది. భర్తకు బలవన్మరణం-తనకు వైధవ్యం, ఆ రుక్కాభాయి తాళి తెంచనిదే తన తాళి తీయనని శపథంచేసింది. మరదులను ప్రతీకార ప్రయత్నాలు చెయ్యటానికి పంపి, తాను మళ్ళీ కొడుకుతో గొల్ల వెంకన్న యిల్లుచేరి తల దాచుకొంది.

అంతుంభాయి శపథం రుక్కాభాయి చెవినిపడ్డది. సోమోజీ వంశమే నిర్వంశం చేయిస్తానని మారుశపథం పట్టింది. ఆమె మాట చెల్లించడానికి మారిగాడి ముఠా మళ్ళీ అడవిదారులు కాస్తున్నారు.

సుబంధీ, ఫిరోజీ అడివిలో పయనిస్తూ మారిగాడి బారినిపడి, దారితప్పి, మళ్ళీ కలుసుకోలేక తలా ఒకదారీ అయినారు. ఫిరూ గొల్లపల్లెకు చేరుకొన్నాడేమోనని సుబంధి వెంకన్న యింటికి వచ్చాడు. శపథం చెల్లించలేదని వదిన నిష్ఠూరా లాడింది. ఆ ఆవేశంతో పినతండ్రిని ప్రాణాలైనా ఒడ్డి, చంపితీరతానని వెళ్ళి, బడేగాంలో పిన్నమ్మ చేతికి చిక్కి బందీ అయినాడు, సుబంధి.

గొల్లపల్లెలో వెంకన్నకూతురు పాటలతో-మాటలతో కొంత తెప్పరిల్లుతూ కొడుకుమీదా, మరదులమీదా కొండంత ఆశపెట్టుకొని అంతుంభాయి తన శపథం చెల్లించుకోవాలని ఎదురుచూస్తున్నది. కానీ దైవం అన్యధా తలచింది. ఒకనాడు పిల్లలతో ఆడుకుంటున్న తులేరావునే మారిగాడు మాయగా తర్లించుకు వెళ్ళాడు. ఆ వర్తమానం విన్న అంతుంభాయి పట్టరాని కోపంతో చుట్టుపట్ల రైతాంగాన్ని బడేగాంమీద దండయాత్రకు లేవగొట్టి బయలుదేరింది.

రుక్కాభాయి చేచిక్కిన సుబంధినీ తులేరావునూ, మిగతా వారి ఆచోకీ చెప్పమని నిర్బంధించింది. నిజం చెప్పనందున విసిగి వారిని భైరవుడికి బలి యీయడానికి నిశ్చయించింది. ఆలోగా ఫిరోజీని అదృష్టదేవత వరించింది. అనుకోకుండా ఒక రాజుకల్లుడైనాడు-ఆ సీమకు రాజైనాడు. ఆ రాకుమారి, అందమూ, ఆటలూ అతన్ని ఆకర్షించలేదు-అతని మనస్సు తన వారిమీదనే ఉన్నది. ఆ రాజు సహకారంతో తన వారి జాడలు తీశాడు. అన్నకూ, తులేకు రానున్న ఆపద, అంతుంభాయి దండయాత్ర తెలిసింది. వెంటనే పెద్దసైన్యం వెంట తీసుకొని బడేగాం మీదికి బయలుదేరాడు.

గతరాత్రి సోమోజీని కలలోచూసి ఆతని మాటలకు జంకిపోయిన సిద్ధోజీకి మళ్ళీ పురులెక్కించి, రుక్కాభాయి కొడుకులను, మనమణ్ణి బలి దీయించడానికి కదలించింది. గుళ్ళో బలి ప్రయత్నాలు పూర్తికావచ్చినవి. కోట ముట్టడివేసినట్టు కబురు. అంతలో కోటలో ప్రజలు కూడా తిరుగుబాటు చేశారు-బలి ముగిసేలోగానే కోట తలుపులు బ్రద్దలు కొట్టి అంతుంభాయీ సైన్యం గుళ్ళో ప్రవేశారు. ఘోరయుద్ధం. భర్త ప్రాణం రక్షించి తన మాంగల్యం రక్షించుకొని అంతుంభాయిని హతం చెయ్యాలని రుక్కా సర్వశక్తులూ ధారపోసింది. కానీ తప్పలేదు. సిద్ధోజీని అంతుంభాయి కొడుకుచేత చంపించింది. ఇంకేముంది రుక్మాకు యీలోకంలో, ఆత్మహత్యే మినహా. అంతుంభాయి ఆమెను ఆపి, తులేను చేతుల్లో పెట్టి వానికి బదులు నీవే యీ రాజ్యం ఏలమని కోరింది. ఉభయులూ తెలుసుకొన్నారు జీవిత రహస్యం—"పోరునష్టి—పొందు లాభం" అని. తులేరావు బడేగాం సింహాసనాధిపతి-ఫిరోజీ రఘూను పెళ్ళాడినాడు.

శ్రీ జయమంగళమ్.



# ముగ్గురు మరాటీలలోని పాటలు

బృందగానం:

జై జై భైరవ త్రిశూలధారి, త్రిపురారి । దునేదారి జై జై॥ జై జై॥
కుర్కురవాహన ఘోరలయారవ, కర్కశవైరివిదారి ॥జై జై॥
నీవేకావా । మా కులదైవము, భావింతుము నీ ప్రతిభా
కలకాలము మా విజయపతాక, కాపాడగ నీవేగా నీవేగా ॥జై జై॥

ఫీరోజి - రఘుబాయి:

చల్ చలో వయ్యారీ షికారీ, చల్ చలో । రఘు మేరీ ప్యారీ
వలకారి । మనోవిహారి, మజేదారి । రఘు మేరీ ప్యారీ ॥చల్ చలో॥
పావురా జతలీలా, గువ్వల జతలీలా
హాయిగా దోయిగాచేరి, ప్రణయవని । ఆడుదమోయి ॥చల్ చలో॥

రఘుబాయి:

ఫిరోజి, నా చిన్నిబావా
వయ్యారి మనో మోహనా ఆహా మోహనా ॥పిరోజి॥
నీ రుచులేవో తెల్పవోయి, ఆరగింపవా విందారగింపవా
తాయములా మంచి తాయసులా, ప్రేమసుధా హారములోయి
బలేకోవా మీగడజావా, ఆకొంటివేమోగదోయి ॥వయ్యారి మనో॥
రామచిలుకా బావా నన్నే ప్రేమింపలేదా ?
ప్రేమింపనేలేదా ? పలుకవిదేమో, ఈడౌనా - జోడౌనా మైనా
ఔనుగదే - వరసౌనుగదే శారికా, హా ఇదే నీకు చక్కెరఖానా
గైకోవే చక్కెరఖానా ॥వయ్యారి మనో॥

అమ్మన్నా, నాబంతికి రమ్మన్నా, సంతకు పో పొమ్మన్నా - పళ్ళను తే తెమ్మన్నా - ఆహానా - ఓహోనా తిమ్మన్నా.

రుక్కు బాయి :

శ్రీ భాగ్యమే భాగ్యము, సతీ భాగ్యమే భాగ్యము
కులసతీ భాగ్యమే భాగ్యము, ఇలలో, నా భాగ్యమే భాగ్యము ॥
ఎదురేలేదిక ఈ గృహంబున నా, కెదురులేదిక యీ గృహంబున ॥నా॥
అత్త మామల ఆరడిలేదు, ఆడబిడ్డల అదుపాజ్ఞలు లేవు
సవతుల పోరా మొదలే లేదు, బావల మరదుల బాధేలేదు ॥నా॥
పేరుకు నాపతి రాజేకానీ, పెత్తనమంతయు నాదే
జ్ఞాతి అంకురము ఆర్పివైచితి, భూతలమంతయు నాదే ॥నా॥

రఘుబాయి :

రాలిపోతివా మాలతీ ।వృధా ॥రా॥
కాలగతికి సోలీ కృశించీ ॥రా॥
హరిపూజలకా కొరగాకా, నర సుఖములకా కొరగాకా
పరిమళమంతయు గాలిపాలుగా, పరువము యీగతి నేలపాలుగా ॥రా॥

తిమ్మోజి :

జై । వీర హనుమాన్ - చలో, బ్రహ్మచారీ దేఖో । మై హుషారీ ।
జాయింగే । షికారీ, దేవా । ప్రేమమయా । అంతు తెలియ
లేనయ్యా । దేవా ప్రేమమయా, నీకు తెలియదు పోవయ్యా ॥దే॥
గాలిలోన దీపమెట్టి । పాలబడుతున్నానయా ।
సిన్నదాన్ని నేనేచూస్తే । నన్నె వలిచొస్తాదయా ।
మేరే । మాలాబులాలో । మదీ నేము ఝె ॥మేరే॥
నీవళ్ళు । కళ్ళు । చూసి । నీవల్లో తగిలినానే, నువ్వొల్లనంటే
నే నీపాదాల్కి మొక్కుతానేఁ, మంచిమాటా సెప్పి -
నాకీరంగు సెయ్యావే, మంచి మాటా సెప్పీ ।
నీకీరంగు సేస్తానే । పిల్లా మాటసెప్పి నాకీరంగూ సెయ్యావే ॥మేరే॥



తిమ్మోజి :

ననవా ననానవా । నననాన । నననననా
అందమైన । చిన్నదిరా । అందకాడ వన్నదిరా ।
నిన్ను చూసిందిమొదలు, నిలుపలేనన్నదిరా ।
"ఏమిటి నిలుపలేనంది" ఆ ! మోహాము "మోహాము"
నిలుపలేనన్నదిరా - నిలుపలే నన్నదిరా । అప్పనా తన
మనా మారోరి భైరన్న॥ మారోరి భైరన్నా । లాగోరి। భైరనా ॥అప॥
పసినిమ్మ పండులాంటి, అసలు హంగుల గుంట
వశమైనదంటే। యిక చూచుకో మాజంట అది బడేగాము రాణీ ।
నే బడేగాము రాణా. మా జల్సాలకుఠాణ ఠికాణా ॥ననానవా॥

గొల్లపిల్ల :

కృష్ణకథా జీవనము । యమునా జీవనము ॥రాధా॥
బృందావనము - ఆనందావనము ॥రాధా॥

రావోయి గోపాలా, పాలగిన్నె తేవోయిఁ ।
కమ్మని పాలుద్రావి పోవోయీ ॥

చల్లచిలుక నీవోయి ! కృష్ణా అల్లరిసేయకు మోయీ
తియ్యనిమోవి పిల్లలగ్రోవి, హాయిగ పాడగదోయి కృష్ణా ॥రాధా॥
వేణుగానమే రుచియా - ఈ వెన్నముద్ద ఏ రుచియా
ఆరగించి పరమార్థంబేదో ! ఎరుకసేయవోయీ
కృష్ణా ! ఎరుకసేయ వోయీ ॥రాధా॥

## జాతర :

ఎల్లమ్మ తల్లీకి । ఏటకోళ్ళూ, మా చల్లనీ తల్లికి చద్దికూళ్ళూ
మాపల్లెలకూ । పాలవెల్లీ । మాపిల్లలకూ । కల్పవల్లీ ॥ఎల్లమ్మ॥
కరిణెక్కిల్లుకోట కాపాడె మాశక్తి, శరణన్నవారీని । కరుణించె మాతల్లి
కొల్హాపురీశక్తి । గోకులాంబశక్తి, ఎల్లాశక్తులుగల్ల యిల్లాలు మాశక్తి ॥ఎ॥

పసుపు కుంకుమలిచ్చి । పసినిమ్మ పళ్ళిచ్చి, ఇంటింటికో ఏట ।
యిల్లాలికో కోక, ఏ టేట నీ కొలుపు । సాగింతుమే తల్లి॥ ఎల్లమ్మ॥

## గొల్లపిల్ల :

వడకుమా । రాటము, భారతనారీ కవచము ॥వడ॥
యదుపతి చే ధరియించే, సుదర్శనమీ రాటమూ ॥వడ॥

దీని సేవచేసిన దీనిపాటలు వినినా. అపజయమే లేదుసుమా ।
తీరుసుమా నీ శపథము ॥వడ॥

కదురు కదిలితే చాలుగా, కదలి జగతి వూగాదుగా
బెదరి చెదరి పగవారు, నిన్నెదిరి నిలువజాలరుగా ॥వడ॥

కురు సభలో ద్రౌపదినీ, కాచె నీ రాటమే
ఆరాటములు మానుమా, పోరాటమును సలుపుమా
శాంతి సహనమే । జయసాధనము,
విడువకుమా । కదలుమా, ప్రతిననెరపి భారతనారీ
మార్గదర్శవు కమ్మా । మార్గదర్శవు కమ్మా ॥వడ॥



## నృత్యం :

మరులు నీపైగొంటిరా ఓ వన్నెకాడా, మనసునిన్నె గోరురా ॥మ॥
రేపు మాపనుచు నను । రాపుసేయకు సామీ ॥మ॥
చేరరమ్మని నోరార వేడితిరా నే, ఆరడిసేయకురా నన్నేలుకోరా ॥మ॥
హాయిగ వెన్నెల కాయురా, తీయగ కోయిల కూయురా
రారా నినువలచి వేచినారా, నాసామి వేగయిటు
మరుబారికే తాళరా, సరసములిక చాలురా ఏలరా
కవుంగిట । బిగింపర । తరింతుర ॥మ॥

## రుక్మాబాయి :

తీరుగదా ఆశా నేడు, తీరుగదా నా ప్రతినా ॥
ఆరిపోవు దాయాదులపోరు, తీరిపోవు, నా ఆశా ॥తిరు॥
ఆశగూరి భ్రమియింపకుమా, ఆశ ఫలించదు మానుమా నీ ॥తీరు॥
అప్రతిహత స్వేచ్ఛాన్వితనా నా కెదురులేదు - భువిలోనా
నన్నాపలేదు విధియైనా ॥తీరు॥
పసిపాపనిపై కసిబూనకుమా, వంశనాశనము సేయకుమా
వంశము, నాశము, సేయకుమా ॥తీరు॥
రాజ్యకాములకు తల్లియు పిల్లలు, పాపము పుణ్యము లేవుసుమా
పాప పుణ్యములు లేవుసుమా.
రక్తపాతమే రాజ్యప్రాప్తికి సాధనమే, వెరపింపకుమా, వెరపింపకుమా
ధర్మరహిత బలసంపద నమ్మి, పొంగకు, తుదకది ముంచుసుమా ।
ధర్మమే దైవము, ధర్మమే బలమూ । ధర్మమే సదా । గెలుచుసుమా ॥

Printed at the B. N. K. Press, Q. H, No. MS. 100/B.